పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు పిలుపు నిచ్చారు. శుక్రవారం 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి సి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు "అమ్మ పేరుతో ఓ మొక్క నాటుదాం" అను కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన భక్తవత్సల నగర్ లోని కే ఎన్. ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల నుంచి కరెంట్ ఆఫీస్ కూడలి, గాయత్రీ నగర్ రిత్విక్ ఎన్ క్లేవ్ మెంట్ మునిసిపల్ వాటర్ ట్యాంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎన్‌సిసి క్యాడెంట్లు పచ్చని మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, మన ఆరోగ్యానికి ఆయువుపట్టు చెట్టు, చెట్లే లేకుంటే ప్రాణి కోటికి మనుగడే లేదు మొక్క లెక్క ప్రాధాన్యతని తెలియజేస్తూ కేడేట్లు నినాదాలు చేశారు.

మొక్కలు నాటే కార్యక్రమంలోఎన్‌సిసి

ఇసుక రీచ్‌లపై ప్రభుత్వం కసరత్తు..!

◆సామాన్యుడికి ఇప్పటికీ కష్టాలే
◆ప్రభుత్వ నిర్ణయం మరింత ఆసల్యం
◆సుగర్ ఫ్యాక్టరీ స్థలంపై ఉత్కంఠ

ఇసుక రీచ్‌ల విషయంలో ప్రభుత్వం కసరత్తు స్పీడ్ చేసింది. ఇప్పటికే ఉన్న రీచ్‌లతోపాటు, మరికొన్ని గుర్తించి, డంపింగ్ యార్డులను నిర్వహించడానికి చక చక ఏర్పాట్లు సాగుతున్నాయి. అధికారపార్టీ నేతలు కొందరు ఇప్పటికే లోడింగ్, అన్‌లోడింగ్ టెండర్లు దక్కించుకున్నారు. వారి కనుసైగల్లోనే జెసిబిలతో ఇది అమలు జరుగుతోంది. కోవూరు, నెల్లూరు, ఇందుకూరుపేట ప్రాంతాలకు చెందిన కొందరు నాయకులు వ్యూహం చేస్తున్నారు. డంపింగ్ యార్డుకు కోవూరు సుగర్ ఫ్యాక్టరీ స్థలం వినియోగించాలని అధికారపార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. అధికారులపై ఒత్తిడి కొనసాగుతూనే ఉంది. ఉన్నతాధికారుల వద్ద ఫైల్ నడుస్తోంది. ఇదే సమయంలో పోతిరెడ్డిపాళెం వద్ద ర్యాంప్ నిర్మాణం జరుగుతుండగా, మరో వైపు కోవూరు స్థలం విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. ఏం

పోతిరెడ్డిపాళెం వద్ద ర్యాంపు నిర్మాణం జరుగుతోన్న దృశ్యం

సుగర్ ఫ్యాక్టరీ వద్ద డంపింగ్ కోసం చూస్తున్న స్థలం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు విషయంలో ఇబ్బందులు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిని గాడిలో పెట్టడానికి ప్రభుత్వ పెద్దలు కృషిచేస్తున్నప్పటికీ విజయ వాడలో భారీ వర్షాలు, వరదలతో కాస్త ఆలస్యం అయ్యేలా కనిపిస్తోంది. మరో ఇసుక ఇబ్బందులు తీరడం లేదు. ఇసుక వినియోగదారులు ఇసుక కోసం అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. పల్లెపాడు, మర్రిపాడు, మినగల్లు వద్ద రీచ్‌లు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం ఇసుక టన్ను రూ.370గా నిర్ణయించింది. రవాణా ఛార్జీలకు అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుత మర్రిపాడు స్టాక్ పాయింట్ నుంచి ఇసుక రవాణా జరుగుతుండడంతో నెల్లూరు ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఇబ్బందులు వస్తున్నాయి. గత ప్రభుత్వం ఇసుక విషయంలో ప్రజలను అనేక కష్టాలు పెట్టింది. కూలీలకు కూలి పనులు దొరకలేదు. ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు పలికింది. టిప్పర్ రూ. 18 వేలు వరకు అమ్మకాలు చేశారు. నూతన ప్రభుత్వంలో ఇసుక కష్టాలు తీరుతాయని అందరూ భావించినా ఇంకా కొలిక్కి రాలేదు. ట్రాక్టర్, టిప్పర్ ధరలు గతం కంటే అధికంగానే కనిపిస్తున్నాయి. పల్లెపాడు, మినగల్లు రీచ్‌ల నుంచి రాత్రి వేళ ఇసుక తరలిపోతుందనే విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు అధికారపార్టీ నేతలకు భయపడి పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తమకు సరసమైన ధరలకు ఇసుక అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సాధారణ జనం కోరుకుంటున్నారు.ప్రభుత్వం త్వరగా ఇసుక ఇబ్బందులను తొలగించాలని చూస్తున్నా పరిస్థితులు అందుకు అనుగుణంగా కనిపించడం లేదు.

కోవూరు ఫ్యాక్టరీ స్థల విషయంలో ఉత్కంఠ..!

కోవూరు నియోజకవర్గ పరిధిలోని పోతిరెడ్డిపాళెం రీచ్‌లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సాగుతున్నాయి. 14 గదుల వద్ద ర్యాంప్ నిర్మాణం జరుగుతోంది. ఇక్కడ నుంచి తీసిన ఇసుక ఎక్కడ డంపింగ్ చేయాలనే విషయంలో అటు అధికారులు, ఇటు అధికారపార్టీ నేతల మధ్య తీవ్ర చర్చసాగుతోంది. ఇప్పటికే ఈ విషయమై జాయింట్ కలెక్టర్ వద్దకు ఫైల్ నడిచినట్లు తెలుస్తోంది. జిల్లాలోని ఎంఫవర్‌మెంట్ కమిటీ దీని నిర్ణయం తీసుకోవాలని చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఎలా ంటి ఉత్తర్వులు ఇప్పటికి అంద లేదు. కింద స్థాయి అధికారులు మాత్రం స్థానిక అధికారపార్టీ నేతల ప్రోత్సాహంతో కాస్త ఉత్సాహంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తమ స్థలంలో ఇసుకను అనుమతించమని అక్కడ పనిచేసే కార్మికులు చెబుతున్నట్లు సమాచారం. పోతిరెడ్డి పాళెంలో ఇసుక రీచ్‌లోనూ, అటు తరువాత డంపింగ్ యార్డ్‌కు వచ్చి అక్కడ నుంచి వినియోగదారులకు అందించే విషయంలోనూ లోడింగ్, అన్‌లోడింగ్ పనులకు తీసుకోవాలని కొందరు నేతలు తహతహ లాడుతు న్నట్లు తెలిసింది. అందులో భాగంగానే అధికారులపైనా ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. పోతిరెడ్డిపాళెం రీచ్ యార్డ్ ఎక్కడైనా ఏర్పాటు చేస్తే నెల్లూరు, చుట్టుపక్కల ఇసుక వినియోగదారుల కష్టాలు కాస్త తీరినట్లు. ఏం జరుగుతుందో చూడాలి.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు: గుడ్లూరు మండలంలో సబ్ అధికారులు నిరంతరం దాడులు చేసి ఇసుకలోడుతో ఉన్న మూడు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్న ఇసుక అక్రమ తరలింపు ఏమాత్రం ఆగలేదని అధికారులు తెలిపారు. గుడ్లూరు సమీపంలో ఉన్న మన్నేరు ఉప్పుటేట్లో దొరికే ఇసకకి మంచి గిరాకీ ఉండడంతో ఎలాంటి అనుమతులు లేకపోయినా కొందరు ట్రాక్టర్ల యజమానులు రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక అక్రమంగా లోడ్ చేసుకొని కావలి కందుకూరు పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా శుక్రవారం మరో మూడు ఇసుక ట్రాక్టర్లు కందుకూరు సబ్ ఎస్పై కిరణ్ తన సిబ్బందితో దాడులు నిర్వహించి గుళ్ళ పాలెం దగ్గర లోడ్ చేసుకుని తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుని గుడ్లూరు పోలీసులకి అప్పగించారు అక్రమంగా తరలిస్తున్న ఇసకలోడు ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఐను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-లింగసముద్రం: లింగసముద్రం ఎస్ఐ విధుల్లో చేరిన మహమ్మద్ సుభానిని తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. లింగసముద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు అడపా కృష్ణ, అడపా నరసయ్య, మక్కెన మల్లికార్జున ఎస్ఐని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్ఐను కలిసిన నాయకులు

తహాశీల్దార్‌ను కలిసిన టిడిపి మండల అధ్యక్షులు

ప్రజాశక్తి - లింగసముద్రం:లింగసముద్రం తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సీతామహాలక్ష్మిని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమల గోపాలరావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలో వివిధ అంశాలపై తహాశీల్దార్ తో వేముల గోపాలరావు చర్చించారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు అర్ధాకుల వెంకటేశ్వర్లు(బాబు) ఉన్నారు.

తహాశీల్దార్‌కు బొకే అందజేస్తున్న గోపాల్‌రావు

వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు

మత స్వేచ్ఛ కు విరుద్ధంగా ఉన్న వక్ఫ్ చట్ట సవరణలను ఉపసం హరించుకోవాల్సిందేనని ముత్తుకూరులోని మూడు మసీదు కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ముత్తుకూరులోని పెద్ద మసీదు నుంచి ర్యాలీగా బయల్దేరి మండల్ ఆఫీస్ వరకు చేరుకుంది అనంతరం ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి మైనారిటీ నాయకులు షఫీ ఉల్లా మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ వలన మైనారిటీ లందరూ అభద్రతా భావంతో ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభద్రతా భావాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలపై గత పది సంవత్సరాల నుంచి ముస్లిములపై హిజాబ్, హలాల్, తినే తిండి, కట్టుకునే బట్ట ఇలా ప్రతి దానిపైన కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాలుగా దాడులు సాగిస్తుందన్నారు. ఇప్పుడు వక్ఫ్ చట్ట సవరణలు తీసుకొచ్చి మసీదుల నిర్వహణల కోసం పెద్దలు ఇచ్చిన భూములను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు లాగేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఈ బిల్లు ఉందని, వీటిని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమ ంలో మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, మసీదు కమీటీల సభ్యులు మన్నాన్, మౌలానా సనవుల్లా, అబ్దుల్ కరీం, ఫరీద్, జన్నత్ హుస్సేన్, ఫయాజ్, ఖాజా, ఇందాదుల్ల, అతావుల్లా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరుఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గల గణేష్ ఘాట్ నిమజ్జన ప్రదేశాన్ని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పరిశీలించారు. శుక్రవారం గణేష్ ఘాట్ వద్దకు సిబ్బందితో వచ్చిన ఎస్‌పి ఆ ప్రాంతంలో నిమజ్జనంనకు వచ్చే, పోయే వాహనాలకు వేరువేరుగా ఏర్పాటు చేస్తున్న దారులను, బారికేడ్లను ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలను నిశితంగా పరిశీలించారు. వినాయక చవితి పర్వదినం, విగ్రహ ప్రతిష్టాపన, ఊరేగింపు మొదలు, నిమజ్జనం పూర్తి అయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఇందుకు తగ్గట్టుగానే జిల్లా పోలీసుశాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు.. ట్రాఫిక్ డైవర్షన్ పై త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ప్రజలకు ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణం పరిరక్షించేలా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను ఉపయోగించి, భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా, ఆనందంగా, నిబంధనలకు లోబడి వినాయక చవితి పండుగను నిర్వహించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్. పి. (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి చిన్నబజార్ సిఐ, నార్త్, సౌత్ ట్రాఫిక్‌సిఐ లు, కమిటీ నిర్వాహకులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

పర్యావరణాన్ని పరిరక్షించండి

ప్రజాశక్తి-కందుకూరు

పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరీ బాధ్యత అని కందుకూరు సిఐ కె.వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పెద్ద బజారుజాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బోణాల చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐ పాల్గొన్నారు. మొదటి మట్టి విగ్రహాన్ని డాక్టర్ తన్నీరు వంల్లికార్జునరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వినాయక చవితి పర్వదిన సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరీలో వినాయక చవితి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన బోణాల చక్రవర్తి కుటుంబ సభ్యులను అభినందించారు.అంతకుముందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు యిస్కాల సురేంద్ర, మురారి శెట్టి సుధీర్,పబ్బిశెట్టి వరదరాజ ,కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్,చక్కా వెంకట కేశవరావు,కాకుమాని ప్రవీణ్ కుమార్, కోట వెంకట నరసింహం,తాతా లక్ష్మీనారాయణ,నల్లమల్లి వెంకటేశ్వర్లు,పబ్బిశెట్టి పవన్, ఇస్కాల మధుసూదన్ రావు, ఇన్నమూరి శ్రీను,చీదెండ్ల కష్ణ,మురారి శెట్టి చిన్ని కృష్ణ,నల్లమల్లి ప్రసాద్,ఇస్కాల సురేంద్ర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాన్ని అందజేస్తున్న సిఐ

వరద బాధితుల సహాయార్థం సిఎంకు రూ.10 లక్షలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్‌బికె సేవా సమితి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం రూ. 5 లక్షలు, కోటంరెడ్డి సంధ్యా రూ.5 లక్షలు మొత్తం కలిపి రూ.10 లక్షల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి కోటంరెడ్డి దంపతులు అందజేశారు. శుక్రవారం విజయవాడ కలెక్టరేట్‌లో సిఎంను కలిసిన కోటంరెడ్డి దంపతులు కలిశారు. రాష్ట్ర ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే చంద్రబాబు నాయుడు.. వరద బాధితులకు అండగా ఉండేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ బీ కే సేవా సమితి కన్వీనర్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు.. ఆయన పిలుపు మేరకు తన వంతు బాధ్యతగా.. ఎన్ బీకే సేవా సమితి తరపున పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేసినట్లు ఆయన వెల్లడించారు.. విజయవాడలోని కలెక్టరేట్లో చంద్రబాబును కలిసి.. కోటంరెడ్డి, ఆయన సతీమణి సంధ్యారెడ్డి.. పది లక్షల చెక్కును చంద్రబాబుకు అందజేయగా కోటంరెడ్డి దంపతులను అభినందించారు..



అనుక్షణం శ్రమిస్తున్న కూటమి నేతలు

పజాశక్తి-నెల్లూరు:వరద బాధితులకు సాయం చేసేందుకు అనుక్షణం శ్రమిస్తున్న కూటమి నేతలు ఒకవైపు ఉంటే, సాయం చేయకపోగా సహాయక చర్యలను విమర్శిస్తూ బురద చల్లే వాళ్లు మరొక వైపు ఉన్నారంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర వైసిపి నేతలపై ధ్వజమెత్తారు. శుక్రవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో సర్వం కోల్పోయినా, పీకల్లోతు నీళ్ళలో మునిగినా వారిలో అణువంత ఆత్మస్థైర్యం కూడా చెక్కుచెదరలేదంటే అందుకు కారణం తమ నాయకుడు వరద ప్రాంతాల్లో పర్యటించడం వల్లనే సాధ్యమైం దన్నారు. .కార్యక్రమంలోసుధాకర్, షాబీర్ ఖాన్, అమల్లా, పనబాక భూలక్ష్మి , హరికష్ణ , హరిబాబు, రియాజ్,రాజా పాల్గొన్నారు.

కొలువు తీరేందుకు వినాయక విగ్రహాలు సిద్ధం

ప్రజాశక్తి-కందుకూరు:

కందుకూరు ప్రాంతంలో ప్రజలు వినాయక చవితి పండగ చేసుకోవడానికి ప్రజలు సిద్ధమయ్యారు. శనివారం వినాయక చవితి పండగను చేసుకోవడానికి అవసరమైన సామగ్రిని శుక్రవారం ప్రజలు కొనుగోలు చేయడం కనిపించింది. వినాయక చవితి సామగ్రి అమ్మకానికి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్,అంకమ్మ దేవాలయం వద్ద, బండ్లమెట్ట సెంటర్, రూరల్ పోలీస్ స్టేషన్ ఏరియాలలో వ్యాపారంలో సామగ్రిని పెట్టారు. పేటలో కొలువు తీరడానికి వినాయక విగ్రహాలు తరలి వెళ్లడం జరిగింది. కందుకూరు పరిసర ప్రాంతాలలో ఏడాది కేడాదికి వినాయకుని విగ్రహల సంఖ్య పెరుగుతుంది. ఈ ఏడాది కూడా వినాయక విగ్రహాలు పెట్టే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు అంచనా ,పోలీసులు అనుమతులు లేకుండా విగ్రహాలు పెట్టొద్దు అంటూ హెచ్చరికలు చేస్తున్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి- ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ వారి ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి, ఎయిడ్స్, క్షయ, సుఖ వ్యాధులు, డ్రగ్స్, పచ్చబొట్టు మొదలగు వ్యాధుల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమంలో లింక్ వర్కర్స్ ఇచ్చేవి హెచ్.ఐ.వి సుఖ వ్యాధులు నివారణ కు అవసర మైన పరిజ్ఞానం, నైపుణ్యాలు సహకారంతో ప్రమాదకరమైన ప్రవర్తన గురించి బాలలైన విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్న విషయాలను వివరించారు. కొందరు యువకులు మత్తు మందులు, డ్రగ్స్ గంజాయి వాడకం, బెట్టింగులు, పచ్చబొట్టులకు అలవాటు పడి అసురక్షత లైంగిక సంబంధాలు పెట్టుకుని హెచ్.ఐ.వి బారిన పడి జీవితాలను నష్టపోతున్నారని పేర్కొన్నారు. భాస్కర్ మాట్లాడుతూ నివారణ నిర్మూలన కార్యక్రమాల గురించి తెచ్చేవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షత చిన్న చూపు తగదని మనలో ఒకరిగా వారిని చూడాలని వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ అంటువ్యాధికాదు అని పట్టించుకోను కాదని కనుక ప్రతి విద్యార్థి పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన

పజాశక్తి-కందుకూరు:కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి. నీహారిక కందుకూరు మండలం, పలుకూరు గ్రామంలో మహిళలకు, రైతులకు కరొండ (వక్కాయ) పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన శుక్రవారం కలిపించారు. వీటితో విలువ ఆధారిత పదార్థాలు తయారు చేసి చూపించారు. సాధారణంగా పొలాల్లో పంటల సంరక్షణకు కంచెగా రైతులు వక్కాయ చెట్లను పెంచుతుంటారు. వీటి పండ్లు పుల్లగా, ఘాటుగా ఉండడం వలన చాలా తక్కువ మంది తింటారు. ప్రాసెసింగ్ చేయడం వలన వీటితో రుచి కరమైన ఆహార పదార్థాలు తయారు చేసుకోవచ్చు. ఈ పండ్లు పరిమాణంలో చిన్నవిగా ఉన్నపటికి వీటిని తినడం వలన కలిగే ఆరోగ్య లాభాలు అధికం. వీటి నందు విటమిన్ సి, ఇరాన్, పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన వీటిని రోజు తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, రక్తహీనత, మలబద్ధకం, మధుమేహం, కేన్సర్లు రాకుండా నివారించుకోవచ్చు. వక్కాయతో కట్ట మీట చట్నీ, జామ్, జెల్లీ, స్క్వాష్, సిరప్, చెర్రీ, పచ్చడి తయారు చేసుకోవచ్చు. వక్కాయ ఆధారిత పదార్థాలు తయారు చేసి అమ్మడం రైతులకు అదనపు ఆదాయం రావడమే కాకుండా మహిళలకు స్వయం ఉపాధి కూడా కలుగుతుంది. కార్యక్రమంలో సస్య ఉత్పత్తి శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ బి. నిహారిక

ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :మన మొదటి పూజలన్నీ గణనాథుడికే. విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మీరు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయ వంతం కావాలని కందు కూరు ఎంఎల్ఎ ఇం టూరి నాగేశ్వరరావు కోరారు. బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ..మీ అందరికీ నాగేశ్వరరావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంఎల్ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏ శుభకా ర్యమైనా ముందు వినాయ కుడి పూజతోనే ప్రారంభమవు తుందని, అలాచేస్తే విఘ్నాలు ఏమైనా ఉంటే తొలగిపోతా య న్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన నేపథ్యంలో రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారని, ప్రకృతి వైపరీత్యాలు ఏమీ రాకుండా పంటలు బాగా పండాలని కోరారు.

ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు:వినాయక చవితి సందర్భంగా కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలను కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తెలియజేశారు. భాద్రపద శుక్లపక్ష చవితి రోజున పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు విజయవంతంగా జరుగుతాయన్నారు.

బుర్రా మధుసూదన్‌యాదవ్

చుక్కల భూములకు పట్టాలివ్వండి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుడ్లూరు: గుడ్లూరు మండలం దార కాని పాడు దగ్గర ఉన్న రాళ్లపాడు ఆయకట్టు పరిధిలోని 120 మంది రైతులు సాగు చేసుకుంటున్న 333ఎకరాల చుక్కల భూములకు పట్టాలు పంపిణీ చేయాలని గుడ్లూరు తహాశీల్దార్ జి స్వర్ణకి రైతులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గత 50 సంవత్సరాలుగా చుక్కల భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న ఆ రైతులకి పరిశీలించి పట్టాలి ఇవ్వాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశించి ఏడాది గడిచిపోతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టరు ఆదేశాల మేరకు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి భూములను పరిశీలించి రైతులకు పట్టాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాళ్లపాడు ఆయకట్టు పరిరక్షణ సమితి అధ్యక్షులు కే మాధవ సాగు రైతులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు దారుణం

ప్రజాశక్తి-నెల్లూరు

కలిగిరి మండలం, రావులకొల్లు గ్రామ ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న పి.విజయమ్మపై ఆ గ్రామ సర్పంచ్ వెంగపనాయుడు రాజకీయ వేధింపులకు పాల్పడడం దారుణమని ఎపి ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న పి.విజయమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య ఆరోగ్య పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, వాక్సినేషన్, లెప్రసీ సర్వే తదితర కార్యక్రమాలు ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నప్పటికీ తన అనుచరులకు ఆశా కార్యకర్త అవకాశం కల్పించాలన్న దురుద్ధేశంతో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉన్నత స్థాయి అధికారులను సైతం తప్పుదారి పట్టిస్తూ కేవలం ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా ఆశా కార్యకర్త కుమారుడు పనిచేశారన్న ఆక్రోశంతో ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. గత ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరించడం వల్లనే ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని, అధికారంలోకి వచ్చిన టిడిపికి చెందిన చిన్న పాటి నాయకులు కేవలం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సరికాద న్నారు. ఇప్పటికైనా టిడిపి అధినాయకత్వం , జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి ఆశా కార్యకర్తకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు స్పందించని పక్షంలో కలిగిరి మండల పరిధిలోని ఆశా కార్యకర్తలందరినీ సమీకరించి జిల్లా స్థాయిలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. బాధితురాలు, ఆశా కార్యకర్త పి.విజయమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో ఆశా కార్యకర్తగా ఎంతో బాధ్య తా యుతంగా పనిచేస్తున్నామన్నారు. కేవలం తన ఒక్కరి సంపాదనతోనే కుటుంబం గడుస్తుందని, జిల్లా ప్రభుత్వ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కె.పెంచల నర్సయ్య,నాయకులు ఎస్ మధుసూదన, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

పనిసర్దుబాటుతో ఉపాధ్యాయుల అవస్థలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో డివిజన్ స్థాయి పని సర్దుబాటులో అనేకమంది ఉపాధ్యాయులు మూడు నాలుగు మండలాలు దాటి 50నుచి 80 కిలోమీటర్ల వరకు సర్దుబాటు చేస్తూ జిల్లా విద్యాశాఖ నిర్ణయం తీసుకోవడం వల్ల పలువురు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని యుటిఎఫ్ జిల్లా నాయకత్వం ఆందోళనవ్యక్తం చేసింది. శుక్రవారం యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు పనిసర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను 80 కి.మీ వరకు బాధ్యతలు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జిల్లా కమిటీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో ఈ సర్దుబాట్ల వలన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు.

అనారోగ్య పరిస్థితులు వద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు కలిగిన ఉపాధ్యాయులు, చిన్నపిల్లలు ఉన్న ఉపాధ్యాయులు భర్త లేక భార్య అనారోగ్య పరిస్థితిలు ఉన్న ఉపాధ్యాయులు ప్రయాణ సౌకర్యం సరిగా లేని మారుమూల ప్రాంతాలకు అర్ధాంతరంగా పాఠశాల మారి వందలాది కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. మరి కొన్ని చోట్ల ప్రయాణ సౌకర్యాలు లేక పోవడంతో ప్రత్యేకించి మహిళా ఉపాధ్యాయులు అనేక ఇబ్బందికర పరిస్తితులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే దూర ప్రాంతం సర్దుబాటు జరిగిన ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా జిల్లా విద్యాశాఖ అధికారి వారికి వారి పరిస్థితిని కుటుంబ పరిస్థితులను వివరిస్తూ పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం శున్యమన్నారు. నిజానికి ప్రభుత్వ సూచనల మేరకు వర్క్ అడ్జస్ట్మెంట్ అంటే అదే మండలం కానీ లేక పక్క మండలం కానీ పంపించాల్సి ఉంది. ఈ అసంబద్ధ పని సర్దుబాటులను సవరించి దూర ప్రాంతం వెళ్లిన ఉపాధ్యాయులకు అదే మండలంలో సర్దుబాటు చేయవలెనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి. శేషులు జీవి చలపతి శర్మ లు డిమాండ్ చేశారు . దూర ప్రాంత వెళ్ళిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు సరి చేయకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉదతం చేస్తామని తెలిపారు.

పలుచోట్ల సిపిఎం శాఖల మహాసభలు

గూడ్స్‌షెడ్ వద్ద మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కోవూరు : నెల్లూరు నగర కమిటీ పరిధిలోని శాఖ మహాసభలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. దానిలో భాగంగా పడుగుపాడు రైల్వే గూడ్ షెడ్ హమాలీ సిపిఎం శాఖ మహాసభ పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద జానా లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఎర్రజెండాను సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కత్తి శ్రీనివాసులు, నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడారు. గత మూడు సంవత్సరాల కాలంలో నివాస ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, పని ప్రదేశాలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చేసిన ఉద్యమాలు, పోరాటాలను శాఖ మహాసభలో సమీక్ష చేయడం జరుగుతుందని తెలిపారు. నివాస ప్రాంతాలలోని శాఖలు, పని ప్రదేశాలలోని వృత్తి శాఖల మహాసభలో నేటి నుంచి అక్టోబర్ 5వ తేదీ లోపు జరుగుతాయన్నారు. సిపిఎం నెల్లూరు నగర మహాసభలు అక్టోబర్ 20-21 తేదీలలో 15వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో జరుగుతాయన్నారు. మహాసభల జయప్రదం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, గూడ్ షెడ్ శాఖ సభ్యులు జానా లక్ష్మయ్య, వెంకటరత్నం, గోపి, శంకరయ్య, రామచంద్రయ్య, శ్రీనివాసులు, రామ్మోహన్, కోటేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు. **నూతన కమిటీ ఎన్నిక:** రైల్వే గూడ్స్ షెడ్ శాఖ కార్యదర్శి పి.వేణు, పది మంది సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి-మల్లిపాడు : మండలంలోని రామానాయుడుపల్లిలో గ్రామ శాఖ సమావేశం బొల్లపల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ సోమశిల హైలెవల్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని ఉపసంహరించు కొని 22 జిఒను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామానాయుడు పల్లి పాండెయిరీ నిబంధనలో ప్రజారా డైరెక్టర్లను ఎన్నుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవాలి...

మల్లిపాడులో

నిర్వహించే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రామానాయుడుపల్లి శాఖ కార్యదర్శిగా పంగా సుబ్బారావును తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నెల్లిగరం గ్రామంలో జరుగుతున్న ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ పనులను ఎంపిడిఒ జిలానీప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న క్యాటిల్ పాండ్ (పశువుల కుంట) పనులలో కొలతల ప్రకారం పనిచేయాలని తద్వారా ప్రభుత్వము నిర్ణయించిన రోజుకు రూ.300 వేతనం పొందవచ్చని వేతనదారులకు తెలిపారు. ప్రస్తుతం ఎండ తీవ్రత లేకుండా వాతావరణం అనుకూలంగా ఉన్నందున మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేయవచ్చని, అందువల్ల పూర్తిస్థాయి వేతనం పొందడానికి వీలవుతుందని సూచించారు. క్షేత్ర సహాయకులు, మేట్లు పాల్గొన్నారు.

50 కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సంజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు, సోమశిల హిల్‌కాలనీ ప్రాథమిక పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భూజా మొహిద్దీన్ మండల విద్యా వనరుల కేంద్రానికి ఎంఇఒ జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డికి 50 కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా 50 కుర్చీలు రూ.35వేల విలువ చేస్తాయని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. మండల విద్యాశాఖ తరుపున మండల విద్యాధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

14న లోక్ అదాలత్

ప్రజాశక్తి-ఉదయగిరి : 14వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను సర్కిల్ పరిధిలోని వారు సద్వినియోగం చేసుకోవాలని సిఐ ఎన్.వెంకట్రావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 14న శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను సర్కిల్ పరిధిలో ఉన్న ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాలకు చెందిన కక్షిదారులు లోకేఅదాలత్ సేవలు వినియోగించు కోవాలని కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. సర్కిల్ పరిధిలో మొత్తం 500 కేసులు ఉండగా 200 కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని పరిష్కారానికి సంబం ధించిన అందరూ ఉంటే 14 తేదీ లోపు ఎప్పుడైనా రాజీపడవచ్చన్నారు. రాజీపడే వారు తమ సిబ్బందిని కలిసినట్లే వారే చూసుకుంటారని ఆయన తెలిపారు.

విజయవాడకు తరలిన శానిటైజేషన్ వర్కర్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విజయవాడ వరద బాధిత ప్రాంతాలలో శానిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించడానికి ఆత్మకూరు మండలం నుండి రెండు టీమ్‌లను పంపుతున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. గ్రామాలలో గ్రీన్ అంబాసిడర్లుగా పనిచేస్తున్న వారిని ఎంపిపి, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక నాయకుల ప్రోత్సాహంతో పంపుతున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

'డిబిఎస్'లో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-కావలి : కావలి డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో 1వ త్రీ ఏ సైడ్ వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలు ఏపి త్రీ ఏ సైడ్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలకు 9 జిల్లాల నుండి 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు 20, నుండి 22 తేదీల వరకు మహారాష్ట్ర శిరిడి ఆత్మమాలిక్ స్టేడియం ఆవరణంలో జాతీయ స్థాయి పోటీలు త్రీ ఏ సైడ్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతాయని ఈ పోటీలకు ఎపి జట్ నుంచి ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి సురేష్ రెడ్డి, మురళీ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిరెడ్డి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివిరావు, కొక్కిరాల సంజీవకుమార్, అధ్యక్షుడు కావు సంఘం, ప్రకాశం జిల్లా, పాలెం.సురేష్ బాబు, కందుకూరి రామచంద్రం, ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు నిర్వహణకు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ 9 జిల్లాల కోచులు, కార్యదర్శులు, అండర్ 14 విభాగానికి జి. భార్గవి, వెంకటరమణ, అండర్ 17 విభాగానికి, అనిల్, రాధా, అండర్ 19 విభాగానికి నాగరాజు, దాసరి శివ సాగర్ కుమార్ ఈ పోటీలను నిర్వహించారు.

మట్టి విగ్రహాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : వినాయక చవితి సందర్భంగా శుక్రవారం జనసేన కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, బిజెపి సీనియర్ నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, బ్రహ్మానందం, కూటమి నాయకులు లక్ష్మి వీరమహిళలు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జె.ఎస్.పి నాయకులు సుధీర్, మస్తాన్, చంటి, రిషికేశ్, వెంకట్ యాదవ్, పవన్, బాబు, పాని, వీర మహిళలు కొప్పుల లక్ష్మి, మధురి, హెలెన్ లిఖిత, సాహితి, టిడిపి నాయకులు అమరజీవి రెడ్డి, మాలకొండయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపి మృతి బాధాకరం

ప్రజాశక్తి-అనంతసాగరం : టిడిపి మండల సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుల ముసునూరి వెంకట సుబ్బరాజు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీకి క్రియాశీలకంగా పనిచేసిన వెంకట సుబ్బరాజు మృతి పార్టీకి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. మాజీ ఎంపిపి సుబ్బరాజు మృతిపై పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, సంతాపం ప్రకటించారు.

జనసేన సహాయక చర్యలు

ప్రజాశక్తి-కావలి : పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడలో ప్రకృతి ఆడిన విలయతాండవం దెబ్బకు విజయవాడలో లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకొని వరద సహాయార్థం అందించడానికి వచ్చిన జానీ మాస్టర్ ఆయన సతీమణి సుమలతతో వరద బాధితులు సహాయార్థం కావలి జనసేన, ఫ్యాన్స్ కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొని సేవలందించారు. కార్యక్రమంలో జిల్లా వీర మహిళా విభాగం నుండి కృష్ణ పెన్నా రీజనల్ కోఆర్డినేటర్ నాగార్జున యాదవ్, అధికార ప్రతినిధి శివ పార్వతి, రీజినల్ కోఆర్డినేటర్ కావలి సింహపురి సరస్వతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుకులు కిషోర్, కావలి వీరమహిళ కందుల లక్ష్మి కవిత, కావలి నియోజకవర్గం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, హరీష్, ప్రశాంత్ గౌడ్, హసీనా, స్థానికులు పాల్గొన్నారు.

వినాయక బొమ్మలు వితరణ

ప్రజాశక్తి-కావలి : ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కావలిలోని 9వ వార్డులో మట్టి వినాయకుడి బొమ్మలు, శుక్రవారం జనసేన సీనియర్ నాయకులు తోట శంకర్‌కుమార్ స్వంత ఖర్చులతో ఇంటింటికి అందజేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గుణుకులు వెంకటసుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకులు సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు, పోటు వెంకటేశ్వర్లు, కొల్లి.ఆంజయ్య, నారాయణ, తోట.రాజేష్, జానీ, కమలేష్, తదితరులు పాల్గొన్నారు.

అఫ్రాన్ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

పనులు పరిశీలిస్తున్న రైతు సంఘాల నాయకులు

సోమశిల ప్రాజెక్టు వద్ద జరుగుతున్న అఫ్రాన్ పనులను జిల్లా రైతు సంఘం, కౌలు రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు దెబ్బతిన్న అఫ్రాన్ పనులు వేగవంతంగా జరగడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి రామా నాయుడు, జిల్లా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ప్రాజెక్టు వద్దకు వచ్చి పనులపై సమీక్షించినా.. పనులలో వేగవంతం లేదన్నారు. డెల్టాకు నీరు వదిలే డైవర్షన్ వాల్ పూర్తిగా దెబ్బతిని ఉన్న దానిని మాత్రం ఇప్పటి వరకు నిర్మించలేదన్నారు. జిల్లా రైతాంగం, ప్రజల భవిష్యత్తు సోమశిల జలాశయంపై ఆధారపడి ఉందని, పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. అలాగే 11వ నెంబర్ గేటు దెబ్బతిని ఉన్నదని దాన్ని మరమ్మతులు చేయాలన్నారు. లేకుంటే వరదలు వచ్చిన సమయంలో గేటు కొట్టుకొని పోయే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే జలాశయంలో 41టిఎంసిల నీరు చేరిందని వర్షాకాలం కావున తుఫాన్‌లు వచ్చే పరిస్థితి ఉందని దెబ్బతిన్న జలాశయం పనులు పూర్తి కాకుండా వరదలతో పెన్నా పరివాహక ప్రాంతాలు, నెల్లూరు నగరం మరో విజయవాడ నగరంగా మారుతాయని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. రైతు సంఘం మాజీ జిల్లా కార్యదర్శి చండ్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యకాస జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొప్పులంగ వెంకమరాజు, మంగల పుల్లయ్య, కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గంట లక్ష్మీపతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముత్యాల గురునాథం, తుళ్ళూరు గోపాల్, పొట్టేపాలెం చంద్రమౌళి, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతుసంఘం నాయకులు లక్కు ప్రసాద్, ఉప్పలపాడు మస్తాన్, రాటకొండ పెంచలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

బాధితులను పరామర్శిస్తున్న హసన్నమ్మ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని పెరమణ గ్రామంలో డెంగీ కేసు నమోదవడంతో పి.హెచ్.సి. వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత కోసం స్ప్రేయింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మలేరియా అధికారి హుసేనమ్మ గ్రామాన్ని సందర్శించారు. డెంగీ జ్వరం ఉన్న వ్యక్తి ఇంటికి వెళ్లి పరామర్శించారు. తదుపరి ఆ గ్రామ ప్రజలను ఉద్దేశించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆరోగ్య విద్య ద్వారా తెలియజేశారు. నీటి నిల్వ లేకుండా ప్రతి శుక్రవారం కూలర్లు నీటి తొట్టెలు శుభ్రం చేసుకోవాలని, ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఆ గ్రామంలో దోమల నివారణకు చేసిన ఎంఎల్ స్ప్రేయింగ్, పైరిత్రం స్ప్రేయింగ్‌ను పరిశీలించి సంతృప్తి చెందారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఖాదర్ బాషా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

8న జగదీష్‌వర్మ సంస్మరణ సభ

ప్రజాశక్తి-కావలి

కావలిలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని కసాయి వీధిలోని శివరామ సుబ్బయ్య భవనం (సిపిఎం ఆఫీసు)లో 8వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నందిగం జగదీష్ వర్మ సంతాప సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్‌ఎఫ్ఐ పాత, కొత్త మిత్రులందరు అభ్యుదయ వాదులు విద్యేస్, కార్యకర్తలన్ని జయప్రదం చేయాలని జగదీష్ వర్మ స్నేహితులు, అభిమానులు తెలిపారు.

వరద బాధిత ప్రాంతాల్లో ఎంఎల్ఎ కాకర్ల సహాయక చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి విజయవాడలోని 7వ డివిజన్ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేస్తూ, జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. 62వ డివిజన్లో జరిగిన నష్టాన్ని పరిశీలించి ఇలాంటి దారుణమైన సంఘటనలు జరిగినప్పుడు చేయిచేయి కలిపి కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వరదల విరాళాలు ద్వారా దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జరిగిన విపత్తును ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి ప్రధాన కార్యాలయ ప్రతినిధులు మాలేపాటి చైతన్య, కనకదుర్గాదేవి మాజీ ఎఒ, ప్రస్తుత సెక్రటరీ సూర్యకుమారి, 7వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పడమటి సతీష్ బెల్లంకొండ రమణ, సాయి సాత్విక్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్, మన్నెం మధు రెడ్డి, ఎస్‌సిసెల్ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ రవికుమార్, మాజీ కార్పొరేటర్ దోమకొండ రత్నాకర్, టి ఎన్ ఎస్ ఎఫ్ జనరల్ సెక్రెటరీ రేపాకుల శ్రీనివాస్, మహిళ ప్రెసిడెంట్ కోటా శివలక్ష్మి, నియోజకవర్గం టిడిపి నాయకులు మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్, దుత్తలూరు మండలం మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవి, శ్యామ్, నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

బ్యారేజీలకు నామకరణాలు హాస్యాస్పదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 2014 నుంచి 2019 వరకు టిడిపి అధికారంలో ఉండగా 85శాతం పనులు పూర్తి చేసిన సంగం, నెల్లూరు బ్యారేజీలకు వైసిపి అధికారంలోకి వచ్చి పనులు పూర్తికాకుండానే ఆ ప్రాజెక్టు లకు ఈ జిల్లాకు ఎటువంటి మేలు చేయని వ్యక్తుల పేర్లు పెట్టుకోవడం ఎంతో హాస్యాస్పదం అని ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఏ ప్రాజెక్టులు కట్టకపోగా తన సొంత ప్రయోజనాల కోసం ఎన్నో ప్రాజెక్టులను పొట్టన పెట్టుకున్నాడని, ఉదాహరణకు అన్నమయ్య డ్యామ్ తెగిపోయి 45 మంది ప్రాణాలు పోయిన కనీసం ఆ పక్కకు వెళ్ళని పరిస్థితి ఈరోజు విజయవాడ వరదల్లో నేరుగా ముఖ్యమంత్రి, మంత్రివర్గం మొత్తం వరదల్లో పర్యటిస్తూ ఎక్కడికక్కడ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అయినా టిడిపిపై వైసిపి విషం కక్కుతుందన్నారు. ప్రజలు దానిని గమనించారు కాబట్టే జగన్మోహన్ రెడ్డి 11 స్థానాలకే పరిమితం అయ్యాడని తెలిపారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు అబద్ధపు ప్రచారాలు మాని విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని హితవు పలికారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరూ మార్చి 2025 లోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఎఎస్‌పేట మండలం తెల్లపాడు గ్రామంలోని హౌసింగ్ లేఅవుట్‌ను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గృహనిర్మాణ లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇళ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 2025 నాటికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 హౌసింగ్ స్కీం పూర్తవుతుందని, ఈలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని సూచించారు. హౌసింగ్ బిల్లులు కూడా సకాలంలో మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. హౌసింగ్ లేఅవుట్‌లో విద్యుత్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని, లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా పొదుపు రుణాలు మంజూరు చేయించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకుంటే సిమెంట్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా వెంటనే కల్పిస్తామని లబ్ధిదారులకు హామీనిచ్చారు. ఇల్లు మంజూరైన ప్రతిఒక్కరూ కూడా తమ సొంతింటి కలను నిజం చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ఎఎస్‌పేట దర్గాను కలెక్టర్ సందర్శించి, ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాకు సంబంధించిన విశేషాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్‌కు వక్ఫ్ బోర్డ్ ఇఒ హుస్సేన్ వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా పీడీ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఎస్‌ఇ అశోక్ కుమార్, వక్ఫ్‌బోర్డ్ ఇఒ హుస్సేన్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎస్దానిభాషా, సర్పంచ్ జిలానిభాషా, తదితరులు ఉన్నారు.

పాఠశాలలో వసతుల ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తామని జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థులు నేలపైన కూర్చుంటున్నారని వారందరికీ ఫర్నిచర్ వసతులు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మరుగుదొడ్లు ప్రహరీ నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరగా ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని ఎంపిడిఒ కోరినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజన నాణ్యతపై పాఠశాల వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమెవెంట జెడ్‌పి సిఇఒ కన్నమనాయుడు, ఎంపిడిఒ నరసింహా రావు, ఎంపిపి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వం అనుమతి

ప్రజాశక్తి-ఉదయగిరి : సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులను సులభతరం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని సిఐ ఎన్.వెంకట్రావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఐ కార్యాలయంలో కర్నాటి ఇంద్రసేనారెడ్డితో కలిసి సిఐ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని విగ్రహాల ఏర్పాటు కోసం ప్రభుత్వం అనుమతులు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా సులభతరం చేసిందని సర్కిల్ పరిధిలోని ప్రజలతో పాటు, ఉత్సవ కమిటీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిపిఎం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

విజయవాడ వరద బాధితుల సహాయార్థం బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో సిపిఎం నాయకులు శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించి బాధితులకు అందించే దిశగా సిపిఎం విరాళాలు సేకరిస్తుందని ఆయన తెలిపారు. విజయవాడలో జరిగిన వరద బీభత్సాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిఒక్కరూ విరాళాలు అందజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పి.మల్లికార్జున, నాయకులు చల్ల కొలుసు మల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివాసులు, రాగి రమణయ్య, నన్నం మాధవయ్య, విస్సా మునుస్వామి, షేక్.జానీబాషా, బెజవాడ మోహన్, దత్తశ్రీ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు 'బిఎంఆర్' ఆపన్నహస్తం

ప్రజాశక్తి-దగదర్తి : బిఎంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు బిఎంఆర్ ఇండస్ట్రీస్ సిబ్బంది ఆపన్న హస్తం అందించారు. బిఎంఆర్ ఇండస్ట్రీస్ అధినేత, మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, దామవరంలోని బిఎంఆర్ ఫీడ్ ఫ్యాక్టరీ ఉద్యోగులు మినీలారీలో సుమారు 500 కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులు, మంచినీటి సీసాలు, తదితర వస్తువులను విజయవాడకు పంపించారు. ఈ సందర్భంగా ఫీడ్ ఫ్యాక్టరీ మేనేజర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ బిఎంఆర్ ఆదేశాల మేరకు ఉద్యోగులు అంతా తమ ఒక రోజు వేతనాన్ని విజయవాడ వరద బాధితుల కోసం విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫీడ్‌ప్లాంట్ మేనేజర్ కిషోర్, ఫైనాన్స్ మేనేజర్ మహమ్మద్దీన్, హెచ్‌ఆర్ మేనేజర్ వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : పిఎం విశ్వకర్మలో వివిధ రకాల శిక్షణ పొందిన వారికి శుక్రవారం సర్టిఫికెట్లను నిర్వహకులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు లక్కినేని ప్రకాష్, సురేష్ పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం గౌరవరం ఆర్.ఎస్.ఆర్. ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం వినాయక చవితి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, కరెస్పాండంట్ ఆదిలక్ష్మి ఉపాధ్యాయులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కావలి: పేద ప్రజలు పోషకాహారంతో సంపూరణ ఆరోగ్యంగా జీవించాలని లోక్అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కోరారు. శుక్రవారం అడివిరాజుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషక ఆహార మాసోత్సవాలను ఐసిడిఎస్ కావలి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహర్ రెడ్డి ఉచితంగా టానిక్‌లు అందజేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుహాసిని, మహిళా పోలీస్ సుప్రియ, ఎఎన్ఎం పద్మజ, అంగన్‌వాడీలు, రాపూరి.రవణమ్మ, మహాలక్ష్మి, ఆదినారాయణమ్మ, మహిళలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : సమాజ సేవలో విలేకరుల పాత్ర కీలకమని వాసవి క్లబ్ మండల అధ్యక్షులు తిరువీధి రాధాకృష్ణయ్య అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని పలువురు సీనియర్ విలేకరులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు చేరవేసే విషయంలో విలేకరుల పాత్ర ఎంతో అవసరమని అటువంటి వారికి ఎవరూ సాటి రారని ఆయన అన్నారు. వాసవి క్లబ్ సభ్యులు సొల్లేటి ప్రభాకర్, గాదంశెట్టి శ్రీనివాసులు, కారం శెట్టి ప్రసాద్, మాలేపాటి రవికుమార్, బచ్చు సుబ్బారావు పాల్గొన్నారు.

350 దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : విజయవాడలో వరద ముంపులో నానా ఇబ్బందులు పడుతున్న బాధితులకి అవసరమైన సహాయం

అందజేసేందుకు దాతలు ముందుకు రావాలని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునివ్వగా కావలి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్ స్పందించారు. విజయవాడ 17వ డివిజన్‌లోని ప్రజలతో మమేకమవుతు, సేవలు అందిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డికి శుక్రవారం 350 దుప్పట్లు సాయివిఠల్ తన ఖర్చులతో అందజేశారు. ఈ దుప్పట్లను క్రిష్ణారెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. దుప్పట్లు వితరణంగా అందజేసిన సాయికి ఎం.ఎల్.ఎ. ధన్యవాదాలు తెలిపారు.

వినాయక విగ్రహాలకు నగదు అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలం కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో యర్ర చిన్న బ్రహ్మయ్య దాతృత్వంతో వినాయక విగ్రహాలకు రూ.5వేల నగదు, లడ్డును కన్వీనర్ మధుసూదన్‌రావు, చిన్న బ్రహ్మయ్య చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా చిన్న బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలవాలని వినాయక స్వామికి మొక్కుకున్నట్లు తెలిపారు. అందువల్ల ఈ సంవత్సరం వరికుంటపాడు మండలంలోని వినాయక విగ్రహాలకు తనవంతు సహాయ సహకారం అందించినట్లు చిన్న బ్రహ్మయ్య తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వైస్ ఎంపిపి మధు, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, పి.శ్రీకాంత్ యాదవ్, పోకా మహేష్, లాబాన్, కొండల్ యాదవ్, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, నాదెళ్ల రాజా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను వాడండి

- న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-నెల్లూరు : మట్టి వినాయక విగ్రహాలను వాడండి..పర్యావరణాన్ని కాపాడాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వినాయక చవితి తరచుగా వర్షాకాలంలో వస్తుందన్నారు. దాంతో మట్టి వినాయక ప్రతిమలను వాడితే పూజలు పూర్తయ్యాక ఆ బొమ్మలను కాలువల్లో, నీటి గుంటల్లో, చెరువుల్లో, సముద్రంలోగాని వేసి నిమజ్జనం చేస్తే సులభంగా నీటిలో కరిగి పోతాయని తెలిపారు. దీని వల్ల నీరు, వాతావరణ కాలుష్యం, ప్రకృతి వికృత రూపం లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. మత్స్య సంపదను కూడా కాపాడుకోవచ్చన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తయారు చేసే విగ్రహాలతో పర్యావరణానికి తీరని లోటు అని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడండి.. మట్టి విగ్రహాలను వాడాలని కోరారు. ప్రజలకు వినాయక శుభాకాంక్షలు తెలిపారు.

ప్రకటన / ముఖ్య గమనిక

M/s. Sri Sai Builders, Contractor, Karanam Gari Bazar, Poranki Penamaluru (V), Vijayawada, Krishna District. కంపెనీ యజమాని "గుంటూర్ వెంకటేష్ గారు అకాల మరణం చెందారు. వారికి సంబంధించిన Construction of Kreeda Vikaas Kandra (KVK) in Govt High School at Kandukur (V) & (M) Work కు సంబంధించినటువంటి చివరగా చెల్లించినటువంటి బిల్లులు / వర్క్ తాలూకా బిల్లులు వారి యొక్క న్యాయబద్ధ వారసులకు చెల్లించడం జరుగుతుంది. ఈ చెల్లింపులలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరం ఉంటే EE APMSIDC Ongole old RIMS Office కార్యాలయం నందు వారం రోజులలోపు సంప్రదించగలరు. లేనియెడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి వారియొక్క న్యాయబద్ధ వారసులకు బిల్లులు చెల్లించడం జరుగుతుంది.

సిఎంఆర్, చందన వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ప్రతిమలు అందజేస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : పర్యావరణాన్ని పరిరక్షిం చండి.. కాలుష్య రహిత వినాయక ప్రతిమలను పూజించండి.. అనే నినాదంతో చందన, సిఎంఆర్ సంస్థలు గత 20 సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలు సింహపురి ప్రజలకు అందజేస్తున్నారు. సిఎంఆర్‌లో జరిగిన మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమానికి ఎస్‌పి జి.కృష్ణకాంత్ విచ్చేసి ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ, కాలుష్యం అవుతుందని వినాయక చవితి రోజున వినాయక విగ్రహాలు అనేక కెమికల్, రంగులు, ప్లాస్టిక్, ఆఫ్ ప్యారిస్ తయారుచేసి వాటిని పూజించి నిమజ్జనం చేయడం వల్ల జల కాలుష్యం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో నెల్లూరు నగర డిఎస్‌పి శ్రీనివాసులు రెడ్డి, సిఎంఆర్ అధినేత మావూరి శ్రీనివాసులు రెడ్డి, మోపూరు పెంచలయ్య, మేనేజర్ వాసు, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

"పూతరేకుల వినాయకుడు" : నెల్లూరు సిఎంఆర్ చందన ఆధ్వర్యంలో సిఎంఆర్ షాపింగ్ మాల్ ఎదుట 11 అడుగుల వినాయక విగ్రహాన్ని 2500 ఆత్రేయపురం నుంచి తెప్పించిన పూతరేకులతో తయారు చేయించారు. ఈ విగ్రహం అరటి బోదేలు, పూతరేకులతో ఐదు మంది కార్మికులు, కళానిపుణులు మూడు రోజులపాటు తయారు చేశారు. పూతరేకుల విగ్రహం పూజల అనంతరం నిమజ్జనం చేసేముందు సింహపురి ప్రజలకు పూతరేకులు ప్రసాదంగా అందజేస్తామని సిఎంఆర్ అధినేత మావూరి శ్రీనివాస్‌రావు, మోపూరు పెంచలయ్య తెలిపారు.

రిజిస్టర్ డాక్యుమెంట్లు పోయినవి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, విక్కిరాలపేట గ్రామ నివాసి **ఎండ్లూరి శ్రీనివాసులు,** తండ్రి **సుబ్బారావు** కు చెందిన భూమి తాలూకా రిజిస్టరు ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. 10 రోజుల క్రితం విక్కిరాలపేట నుండి కందుకూరుకు వెళ్లే బస్సు ఎక్కుతుండగా రిజిస్టరు ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. **131/3B, 131/5B, 128/3** సర్వే నెంబర్ల లోని 2.65 ఎకరాల భూమికి సంబంధించిన **హద్దులు: తూర్పు:** యక్కటిల్లి యానాదమ్మ భూమి, **పడమర:** ఎండ్లూరి సుబ్బారావు భూమి, **దక్షిణం:** యక్కటిల్లి యానాదమ్మ మరియు ఎండ్లూరి సుబ్బారావుల భూమి, **ఉత్తరం:** పాలేరు బిట్రగుంట కాలువ. 128/2 సర్వే నెంబరులోని 0.84 ఎకరాల భూమికి సంబంధించిన **హద్దులు: తూర్పు:** ఎండ్లూరి సుబ్బారావు భూమి, **పడమర:** కళ్లగుంట తిరుపతయ్య భూమి, **దక్షిణం:** చల్లా కోటేశ్వరరావు భూమి, **ఉత్తరం:** ఎండ్లూరి సుబ్బారావు భూమి. 3140/2004, 3120/2004 నెంబర్లు గల రిజిస్టరు డాక్యుమెంట్లు దొరికినవారు క్రింది చిరునామాను సంప్రదించగలరు.

ఇట్లు
ఎండ్లూరి శ్రీనివాసులు, తండ్రి **సుబ్బారావు,**
విక్కిరాలపేట గ్రామం, కందుకూరు మండలం,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
సెల్ నెంబర్: **93918 05525**

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C.34 OF 2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole ...Plaintiff
And
Veguru Manoj Babu & Others ...Defendants

TO
OPP-3 : Yarradala Vinod Kumar, S/o Y.Penchalaiah Aged about 40 years, Occ: Vikas Distance Educa tional Institutes, 1" floor, Regus Business Center, Mid town Building, Banjara Hills, Road No.1 Hyderabad, D.No. 1-3-136, Bangla thota Near Vinayaka Temple Navabpet, Nellore 524002 Ph. No. 8686363226

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 2,59,011/- with subsequent interest and costs and the matter stands posted to 20-09-2024 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 AM failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD., ONGOLE.
Rep. Branch Manager/Foreman.

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C.39 OF 2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole ...Plaintiff
AND
Uppaturi.Mariyamma & Others ...Defendants

TO
OPP-2:- Mr.Malluru. Siva Prasad Rao, S/o M.Chengaiah, Aged about 63 years, Occ: D.No.16-8- 250, Near Water Tank Ramalingapuram, 1st Line, Muthyalapalem, Nellore Dt, Pin-524003.
OPP-4:- Mr. Eruvuri, Venkateswarlu, S/o E.Raghavaiah, Aged about 44 years, Occ:- School Asst., Z.P.H School, Mallam, Chitturu Md, Nellore dist. 524403, Ramadevapalli, Vepinapi Po, Rapur Md, Nellore Dt, Pin-524408.

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 2,37,908/- with subsequent interest and costs and the matter stands posted to 20-09-2024 at 10.30 AM for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 AM failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD., ONGOLE.
Rep. Branch Manager/Foreman.